# తపస్వి - క్రీడా/సినిమా

తెలుగు దినపత్రిక

( టీ మీడియా అనుబంధం )

బుధవారం
29
జూలై 2026

www.tmedia.net.in


## అప్పుడు తండ్రి.. ఇప్పుడు కొడుకు..

### కామన్వెల్త్ గేమ్స్‌లో భారతకు మరో వెండి



సరిగ్గా పదహారేళ్ల క్రితం ఢిల్లీ లో కామనవెల్త్ పోడియం పై తండ్రి జాతీయ జెండాను రెపరెపలాడించారు. ఇప్పుడు గ్లాస్గో వేదికగా అతడి కొడుకు వెండి పతకాన్ని ముద్దాడాడు. అతడే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వల్లూరి అజయ్ బాబు సోమవారం రాత్రి జరిగిన వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో 79 కేజీల విభాగంలో రెండోస్థానంలో నిలిచాడు. విజయనగరం జిల్లా కోండవెలగాడ గ్రామానికి చెందిన 21 ఏళ్ల అజయ్ మొత్తంగా 330 కిలోల (స్నాచ్ సెక్షన్‌లో 149 కిలోలు, క్లీన్ అండ్ జర్క్ సెక్షన్‌లో 181 కిలోలు) బరువు ఎత్తాడు. ఫైనల్లో మలేసియాకు చెందిన హిదాయత్ మహమ్మద్ ఒక కేజీ అదనంగా ఎత్తి స్వర్ణాన్ని ఎగరేతకుపోయాడు. ఇంగ్లాండ్‌కు చెందిన క్రిస్ ముర్రే (325 కేజీలు) కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నాడు. అజయ్ బాబు సాధించిన పతకంతో ఈ క్రీడల్లో వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో భారత్ ఖాతాలో ఆరు పతకాలు చేరినట్లయింది.

**79 కేజీల విభాగం – ఫైనల్ ఫలితాలు**

1. హిదాయత్ మహమ్మద్ (మలేసియా) – 331 కిలోలు (స్వర్ణం)
2. వల్లూరి అజయ్ బాబు (భారత్) – 330 కిలోలు (వెండి)
3. క్రిస్ ముర్రే (ఇంగ్లాండ్) – 325 కిలోలు (కాంస్యం)

**భారత్ ఖాతాలో వెయిట్‌లిఫ్టింగ్‌లో మొత్తం 6 పతకాలు**

## కంబ్యాక్ కోసం సూర్యకుమార్ కసరత్తు..




- 3 గంటల్లో 1000 బంతులు ఎదుర్కొన్న సూర్య
- ఫామ్‌లోకి రావడమే లక్ష్యం

టీమిండియా స్టార్ బ్యాటర్, మాజీ టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మరోసారి తన పట్టుదలను ప్రపంచానికి చాటిచెప్పాడు. ఇటీవల జాతీయ జట్టులో చోటు కోల్పోయిన ఈ డైనమిక్ బ్యాటర్ ఏమాత్రం నిరాశ చెందకుండా తిరిగి ఫామ్‌లోకి రావడమే లక్ష్యంగా కఠిన సాధన కొనసాగిస్తున్నాడు. కేవలం మూడు గంటల వ్యవధిలోనే ఏకంగా 1000 బంతులను ఎదుర్కొని అందరినీ ఆశ్చర్యపరిచాడు. దీనికి సంబంధించి వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారి అభిమానుల ప్రశంసలు అందుకుంటోంది.

**జాతీయ జట్టుకు త్వరలోనే తిరిగి వస్తాననే ధీమా వ్యక్తం**

## మాన్యకు 4 స్వర్ణాలు

ఏపీ, తెలంగాణ రీజియన్ సీనియర్ సీబీఎస్ఈ గేమ్స్, స్పోర్ట్స్ లెవెల్ జిమ్నాస్టిక్స్‌లో హైదరాబాద్ జిమ్నాస్ట్ మాన్య జోయ్స్ 4 స్వర్ణాలతో సత్తా చాటింది. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన పోటీల్లో మాన్య అండర్-14 విభాగం హూప్, బాల్, క్లబ్స్, రిబ్బన్ అపరేటస్ పోటీల్లో విజేతగా నిలిచింది. రిథమిక్ ఆల్‌రౌండ్ విభాగంలో టాప్ ప్లేస్ సాధించి నేషనల్స్‌కు కూడా ఎంపికైంది. మరో జిమ్నాస్ట్ నైహా హూప్, బాల్ అపరేటస్ పోటీల్లో రజతాలు కైవసం చేసుకుంది.






ఆల్‌రౌండ్ ఛాంపియన్‌గా నిలిచి నేషనల్స్‌కు ఎంపిక

## గంభీర్‌కు భారీ షాకిచ్చిన బీసీసీఐ.. 'ఇద్దరు సహాయక కోచ్‌లు ఔట్..!

భారత పురుషుల జట్టు కోచింగ్ యూనిట్‌లో రెండు వికెట్లు పడ్డాయి. శ్రీలంక పర్యటనకు ముందే ఇద్దరు సహాయక కోచ్‌ల సేవలకు ఎండ్ కార్డ్ పడింది.

- రియాన్ టెన్ డస్కేట్ రాజీనామా ఆమోదం
- ఫీల్డింగ్ కోచ్‌గా టీ.దిలీప్ కాంట్రాక్ట్ ముగింపు
- ఐర్లాండ్, ఇంగ్లండ్ వైట్‌వాష్ తర్వాత చర్య

ప్రధాన కోచ్ గౌతం గంభీర్ ఏరుకోరి తీసుకున్న రియాన్ టెన్ డస్కేట్ వైదొలిగాడు. ఫీల్డింగ్ కోచ్‌గా సేవలందిస్తున్న టీ.దిలీప్ కాంట్రాక్ట్ కూడా ముగిసింది. ఐర్లాండ్, ఇంగ్లండ్ చేతిలో వైట్‌వాష్ అనంతరం డస్కేట్ సమర్పించిన రాజీనామా లేఖను మంగళవారం భారత క్రికెట్ నియంత్రణ మండలి ఆమోదించింది. అలానే దిలీప్‌ను కూడా సాగనంపింది బీసీసీఐ. దాంతో.. టీమిండియాతో వీరికి అనుబంధం ముగిసింది.



రియాన్ టెన్ డస్కేట్



టీ. దిలీప్

### అల్లు అర్జున్, తరుణ్ సూపర్ హిట్ సినిమాలు

## వదులుకున్న సుమంత్

సినీ పరిశ్రమలో ఒక హీరో వదులుకున్న కథను మరో హీరో చేసి సూపర్ హిట్స్ కొట్టడం అనేది చాలా కామన్. అయితే అక్కినేని ఫ్యామిలీ నుంచి వచ్చి తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న క్లాస్ హీరో సుమంత్ తన కెరీర్‌లో కొన్ని బ్లాక్‌బస్టర్ సినిమాలను వదులుకున్నాడు. అందులో ఇద్దరు స్టార్ హీరోల కెరీర్‌ను మలుపు తిప్పిన సినిమాలు కూడా ఉండటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇంతకీ ఆ సూపర్ హిట్ సినిమాలు ఏంటి? వాటిని వదులుకోవడానికి గల అసలు కారణాలు ఏంటి? ఈ విషయాలను సుమంత్ స్వయంగా ఎక్కడ బయటపెట్టాడో తెలిసితే ఎవరైనా అవాక్కవ్వాల్సిందే.



వదులుకున్న సినిమాలు... చేసిన హీరోలు సూపర్ హిట్స్!

## ఆ సీన్ రియల్ లైఫ్‌లో నాకు ఇన్‌స్పిరేషన్'

కిరణ్ అబ్బవరం, గోపారెడ్డి ప్రధానపాత్రల్లో నటించిన 'చెన్నై లవ్ స్టోరీ,' పాజిటివ్ టాక్‌తో రన్ అవుతూ బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను అందుకుంటుంది. బేబీ లాంటి కల్ట్ క్లాసిక్ లవ్‌స్టోరీని అందించిన సాయి రాజేశ్ స్టోరీ, స్క్రీన్‌ప్లే ఇచ్చిన ఈ చిత్రంతో రవి నంబూరి డైరెక్టర్‌గా పరిచయమై ఫస్ట్ హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. ఈ సందర్భంలో మూవీ టీమ్ మంగళవారం సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అక్కినేని నాగచైతన్య విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

